ఉత్తర రొడీషియా రాజ్యాంగం

బ్రిటిష్ మంత్రివర్గంచే తుది నిర్ణయం

లండన్, ఫిబ్రవరి 28— బ్రిటిష్ మంత్రివర్గం నిన్న వాలపేల సమావేశమయి ఉత్తర రొడీషియా రాజ్యాంగ సమస్యా పరిష్కారానికి ఒక అంతిమ నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ విషయాన్ని రొడీషియా ఫెడరల్ ప్రధాని సర్ రాబర్ట్ వెరెన్స్‌కి అంతకేశారు. నేటి రాత్రి కామన్స్ సభలో దీని ప్రకటించ నిరని కూడా తెలుస్తున్నది.

ఉత్తర రొడీషియా రాజ్యాంగ సూచనలో ఉత్తర రొడీషియా పార్లమెంటులో అధిక సంఖ్యాకులు ఆఫ్రికనులు ఉండాలని కూడా సూచించినట్లు పార్లమెంటరీ వర్గాలు తెలిపున్నారు.

అయ్యదేవర వారి మృతికి సంతాపం

ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 28— ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం ఆంధ్ర శాసనసభ సభాపతి శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావు మృతికి **సంతాపం** ప్రకటిస్తూ ఒక ప్రకటన వెలువరించింది. ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానకు శ్రీ కాశేశ్వరరావు చేసిన కృషిని కమ్యూనిస్టు పార్టీ ప్రశంసించింది.

మైసూరుమాజీ ముఖ్య మంత్రి సంతాపం

మైసూరు మాజీ ముఖ్య మంత్రి శ్రీ కె. హనుమంతయ్య శ్రీ కాశేశ్వరరావు మృతికి సంతాపం ప్రకటిస్తూ, గాంధీ ఆడుగు జాడలలో నడిచిన విఖ్యాత పురుషులలో ఆయన ఒకరనీ, స్వాతంత్ర్య సమరంలో పీకునిసె పాల్గొన్నారనీ పేర్కొన్నారు. ఆయన గొప్ప రాజకీయ నేత అనీ, మేధావంతుడనీ, త్యాగపురుషుడనీ ఆయన ప్రశంసించారు.

తిరుత్తనిలో ఆంధ్రుడు

తిరుత్తనిలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ చిరంజీవులునాయుడు గెల్చారు.

ఓట్లు	97943
నమోదైన ఓట్లు	73017
శ్రీ చిరంజీవులునాయుడు	36884
శ్రీ త్యాగరాజన్ (కాం)	34176
శ్రీ ఇస్మాయిల్	1957
చెల్లని	3787

పశ్చిమ బెంగాల్ మంత్రి కార్మిక మంత్రి శ్రీ అబ్దుస్ సత్తార్ (కేతుగ్రాం నియోజక వర్గం)ను, కమ్యూనిస్టు వేటించాడు.

పంజాబు పంచీ రద్దునిమితి అభ్యర్థుడు స్వామి రామేశ్వరానంద పరవ్రతి లోక్‌సభకు కర్నాల్ నుంచి 10 వేల ఓట్ల ఆధిక్యంతో గెల్చారు. శ్రీమతి కాంగ్రెసుతో సహా ఏడు పార్టీలు పోటీచేశాయి.

కొత్త మంత్రివర్గం

ఏప్రిల్ మొదటి పక్షంలో

ఢిల్లీ, ఫిబ్రవరి 27—ఏప్రిల్ మొదటి పక్షంలో కేంద్రంలో కొత్త మంత్రివర్గం ఏర్పడుతుంది. తర్వాత త్వరలో కొత్త లోక్‌సభ సమావేశమవుతుంది. ఏప్రిల్ మొదటి వారంలో కాంగ్రెసు సభ్యులు సమావేశమై శ్రీ నెహ్రూను నాయకుడుగా ఎన్నుకుంటారు. మార్చి 31 వ తేదీన ప్రస్తుత లోక్‌సభను రద్దుచేయగానే శ్రీ నెహ్రూ **తన మంత్రివర్గం రాజీనామాను రాష్ట్రపతికి** అందజేస్తారు.

కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ కనుంగో ఎన్నిక

కటక్, ఫిబ్రవరి 27—కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో లోక్‌సభకు కటక్ నుంచి ఎన్నికైనారు. వారితో ప్రజా సోషలిస్టు పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులూ పోటీ చేశారు.

పాటియాలా మంచి లోక్‌సభ ఉపసభాపతి సర్దార్ హుకుంసింగ్ గెలిచారు. వీరితో పోటీచేసిన ఇద్దరు అభ్యర్థులూ ఓడిపోయారు.

ఆంధ్ర కాంగ్రెసు ఉపాధ్యక్షుని సంతాప సందేశం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ మీర్ అహ్మద్ ఆలీఖాన్ శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావు మృతికి గాఢ సంతాపం ప్రకటించారు.



పిజియంట్లు—స్టాకిస్టులు కావలెను

మీరు ఈ నెల ప్రీమియం చెల్లించాలి కదూ?

అయితే సకాలములో ప్రీమియం నోటీసులో సూచించిన కార్యాలయములో మాత్రమే చెల్లించండి.

దయచేసి ఈ ప్రీమియం నోటీసు జతపరచండి. ఆనోటీసు మీ వద్ద లేకపోతే క్రింది వివరాలు తెలిపితూ పడైన కార్యాలయములో ప్రీమియం చెల్లించండి :
- మీ పట్టా నెంబరు
- గడువు తేదీ
- చెల్లించు విరము (నూటికీ, త్రైమాసికము, అర్ధ సం. రం., వార్షిక)
- యూనిటు పేరు (ఖాతాను పాత యూనిటు మీ పట్టా వ్యవహారాలు మాతమన్నచో)

ప్రీమియం పడగా చేయుటకు కార్పొరేషను మీ ఆదుపులనందించిన బ్యాంకు ద్వారా చెల్లించవచ్చిన పై సూచించిన వివరాలన్ని బ్యాంకువారు రాయవలసి వుంటుంది. అందువల్ల ఆ బ్యాంకు పడైన కార్యాలయమునకు వెంటనే మీ పట్టా నుండి వెళ్ళండి.
ప్రీమియం నోటీసు ప్రతి అందక పోతే దానికొరకు మీరు ఆగవద్దు.

సకాలములో ప్రీమియం చెల్లించండి

జీవిత భీమా — మీరు భీమా చేసిన నాడే మీకు రక్షణ

ASP/LIC/AS-1149 TEL

ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ఓటమి

మాజీమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు కూడా

హైదరాబాద్, ఫిబ్రవరి 27— హైదరాబాద్ జిల్లా మేఛెల్ నియోజకవర్గం నుండి పోటీ చేసిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ఓడి పోయారు. స్వతంత్ర అభ్యర్థి శ్రీ వి. రామచంద్రారావు గెలిచారు.

శ్రీ సంజీవయ్య మంత్రివర్గంలో ఓడిపోయిన మంత్రులలో వీరు నాలుగవ వారు. శ్రీయుతులు కొండా లక్ష్మణ్ బాపూజీ, పిదతల రంగారెడ్డి, కొండా వెంకటరంగా రెడ్డి, శ్రీమతి మసూమా బీగం ఓడిపోయారు.

రాజమండ్రి-కాంగ్రెసు

తూ. గో. జిల్లా రాజమండ్రి నియోజక వర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పి. వీర భద్రరావు ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	70432
నమోదైనవి	53705
మురిగినవి	1422
శ్రీ పి. వీరభద్రరావు (కాం)	25791
శ్రీ ఎస్. ప్రభాకర చౌదరి (కమ్యూ)	21956
శ్రీ డా. ఎ. బి. నాగేశ్వరరావు (ప్ర.సా.)	4959
శ్రీ వి. వాగరాజు (జ. సం.)	1000

ప్రస్తుత శాసన సభ్యుడు, మాజీ మంత్రి శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు, జనసంఘ అభ్యర్థి ధరావతులు కోల్పోయారు.

మాచెర్ల-కాంగ్రెసు

గుంటూరుజిల్లా మాచెర్ల నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎం. కేశవ నాయుడు ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	73497
నమోదైనవి	39410
మురిగినవి	1711
శ్రీ ఎం. కేశవ నాయుడు (కాం)	21283
శ్రీ ఎం. దేవదత్తు (స్వ. పా.)	18127

కూచినపూడి-స్వతంత్రుడు

గుంటూరు జిల్లా కూచివూడి నియోజక వర్గంలో కాంగ్రెస్ సభ్యుడు, మాజీమంత్రి శ్రీ ఆనగాని భగవంతరావును ఓడించి స్వతంత్ర అభ్యర్థి శ్రీ ఇ. సుబ్బారావు ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	71122
నమోదైనవి	51664
మురిగినవి	1594
శ్రీ ఇ. సుబ్బారావు (స్వ)	24108
శ్రీ ఎ. భగవంతరావు (కాం)	21230
శ్రీ ఎ. చిన్ననాయుడు (స్వ. పా.)	4481

విజయవాడ (ద)-కాంగ్రెసు

కృష్ణాజిల్లా విజయవాడ (ద) నియోజక వర్గం శాసనసభ సభాపతి శ్రీ ఎ. కాశేశ్వరరావు ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	61026
నమోదైనవి	44978
మురిగినవి	783
శ్రీ ఎ. కాశేశ్వరరావు (కాం)	21319
శ్రీ కె. రాజగోపాలరావు (కమ్యూ)	19764
శ్రీ జి. రామారావు (జ. సం.)	2898
శ్రీ టి. జగన్నాధం (స్వ. పా.)	836
డా. పి. సి. శతపతి (ప్ర. పా.)	161

చివరి ముగ్గురికి ధరావతులు పోయాయి.

అనకాపల్లి-కమ్యూనిస్టు

విశాఖజిల్లా అనకాపల్లి నియోజక వర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కె. గోవిందరావు ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	64300
నమోదైనవి	58249
మురిగినవి	1753
శ్రీ కె. గోవిందరావు (కమ్యూ)	23523
శ్రీ బి. ఆప్పారావు నాయుడు (కాం)	11786
శ్రీ కె. రామునాయుడు (స్వ. పా.)	11300
శ్రీ వి. ఎన్. సాగర్ (జ. పం.)	1640

వుణుకూరు-కాంగ్రెసు

శ్రీకాకుళం జిల్లా వుణుకూరు నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పి. సంగం నాయుడు ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	67454
నమోదైనవి	40616
మురిగినవి	2586
శ్రీ పి. సంగం నాయుడు (కాం)	16910
శ్రీ ఎం. బి. పరాంకుశం (కమ్యూ)	9187
శ్రీ పి. రాజారావు (స్వ)	7829
శ్రీ జి. ఆచ్యుతాయుడు (స్వ. పా.)	6690

చివరి ఇద్దరికి ధరావతులు పోయాయి.

గోరంట్ల-కాంగ్రెసు

అనంతపురం జిల్లా గోరంట్ల నియోజక వర్గంలో ప్రస్తుత శాసన సభ్యుడు, వ్యతిరేక కాంగ్రెస్ వాది శ్రీ పి. బయప్పరెడ్డిని ఓడించిన శ్రీ బి. వి. బయపరెడ్డి ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	55662
నమోదైనవి	41689
మురిగినవి	1786
శ్రీ బి. వి. బయపరెడ్డి (కాం)	21028
శ్రీ పి. బయప్పరెడ్డి (స్వ)	20302
శ్రీ పి. వెంకటరెడ్డి (స్వ)	359

చివరి అభ్యర్థికి ధరావతు పాయింది.

పోలవరం-కమ్యూనిస్టు

వి. గో. జిల్లా పోలవరం నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కె. బాబూరావు ఎన్నికైనారు.

ఓట్లు	60008
నమోదైనవి	39873
మురిగినవి	1472
శ్రీ కె. బాబూరావు (కమ్యూ)	18700
శ్రీ పి. ఆప్పారావు (కాం)	16825
శ్రీ పి. పి. రగావార్ము (స్వ. పా.)	2811
శ్రీ బి. వినగంగులు (జ. సం.)	1537

చివరి ఇద్దరికి ధరావతులు పోయాయి.

పొన్నూరు-కాంగ్రెసు

గుంటూరు జిల్లా పొన్నూరు నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వజ్జునేని వెంకట్రావు ఎన్నికైనారు.

ఓట్లు	69074
నమోదైనవి	53581
మురిగినవి	1901
శ్రీ ఎన్. వెంకట్రావు (కాం)	31534
శ్రీ పి. బుచ్చియ్యుడు (స్వ.పా.)	20608
శ్రీ పి. రామకోటిరెడ్డి (స్వ)	1439

చివరి అభ్యర్థి ధరావతు కోల్పోయారు.

పీలేరు-కమ్యూనిస్టు

చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పి. కె. నారాయణరెడ్డి గెలిచారు.

మొత్తం ఓట్లు	69857
పోలైన ఓట్లు	43211
మురిగిపోయినవి	2058
శ్రీ నారాయణరెడ్డి (కమ్యూ)	19030
శ్రీ సైవుల్లాబేగ్ (కాం)	14175
శ్రీ వెంకట్రాది (స్వ)	5550
శ్రీ ఏడ్యులు (స్వ)	2398

బాలకొండ-కాంగ్రెసు

విజాగాపటం జిల్లాలోని బాలకొండ నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి. రాజారాం గెలిచారు.

ఓట్లు	66316
నమోదైనవి	37451
మురిగిపోయినవి	1855
శ్రీ రాజారాం (కాం)	22985
శ్రీ శ్రీధరరెడ్డి (స్వ)	9292
శ్రీ జి. నరసిరెడ్డి (కమ్యూ)	5174

లక్ష్మెట్టిపేట-స్వతంత్రుడు

ఆదిలాబాదు జిల్లాలోని లక్ష్మెట్టిపేట నియోజకవర్గంలో స్వతంత్రుడుగా పోటీ చేసిన తిరుగు బాటు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి. వి. పీతాంబర రావు గెలిచారు. 1955 లో కూడా వీరే గెలిచారు.

ఓట్లు	66271
నమోదైనవి	44180
మురిగిపోయినవి	2781
శ్రీ పీతాంబరరావు (స్వ)	24027
శ్రీ జె. వి. నరసింగరావు (కాం)	20153

శ్రీ జి. వి. నరసింగరావు ఇంతవరకూ శాసన భ్యుడుగా ఉండినారు.

నారాయణఖేడ్-స్వతంత్రపార్టీ

మెదక్ జిల్లాలోని నారాయణ్ ఖేడ్ నియోజక వర్గంలో స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ రావ్ చందర్‌రావు దేశ్‌పాండే గెలిచారు.

ఓట్లు	64946
నమోదైనవి	26365
మురిగిపోయినవి	1292
శ్రీ రావ్‌చందర్‌రావు (స్వ. పా.)	14287
శ్రీ అప్పారావు సేట్‌కార్ (కాం)	12078

పత్తిపాడు-స్వతంత్రుడు

తూర్పు గోదావరి జిల్లాలోని పత్తిపాడు నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి శ్రీ ఎం. వీరరాఘవరావు గెలిచారు. క్రితంలో ఇది కాంగ్రెసు స్థానం.

ఓట్లు	66271
నమోదైనవి	55212
మురిగిపోయినవి	1864
శ్రీ వీరరాఘవరావు (స్వ)	34294
శ్రీ పి. గుర్రాజు (కాం)	20918

ఆనపర్తి-కమ్యూనిస్టు

తూ. గో. జిల్లా ఆనపర్తి నియోజక వర్గంలో కాంగ్రెస్ శాసనసభ్యుని ఓడించి కమ్యూనిస్టు శ్రీ పవనరామన్న ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	73410
నమోదైనవి	46713
మురిగినవి	1622
శ్రీ పవనరామన్న (కమ్యూ)	18498
శ్రీ టి. ఎల్. ఎన్. రెడ్డి (కాం)	17912
శ్రీ పి. కమలారెడ్డి (స్వ. పా.)	8370
శ్రీ దేశభక్తులరెడ్డి (రి)	1160
శ్రీ ఆర్. ఎన్. (ప్రసాదరావు (జ. సం)	773

చివరి ఇద్దరికి ధరావతులు పోయాయి.

జూబిలీహిల్స్-కాంగ్రెసు

హైదరాబాదు జిల్లా జూబిలీహిల్స్ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి రోడామిస్త్రీ ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	48231
నమోదైనవి	24708
మురిగినవి	841
శ్రీమతి రోడామిస్త్రీ (కాం)	17514
శ్రీ ఎం. గోవిందారి (స్వ)	4651
శ్రీ నుదర్శన్ సింగ్ (స్వ)	1826
శ్రీ హబీబ్‌ముస్తఫా (స్వ)	717

చివరి ముగ్గురికి ధరావతులు పోయాయి.

ఉదయగిరి-కాంగ్రెసు

నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ డి. వెంకటరెడ్డి ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు	55791
నమోదైనవి	33861
మురిగినవి	1621
శ్రీ పి. వెంకటరెడ్డి (కాం	17128
శ్రీ ఎన్. పాపిరెడ్డి (స్వ)	3224
శ్రీ కాజాహుస్సేన్ (సో)	1254
శ్రీ పి. సుబ్బారెడ్డి (జ. సం.)	1529

చివరి ముగ్గురికి ధరావతులు పోయాయి.

పరవాడ-స్వతంత్రుడు

విశాఖపట్నం జిల్లాలోని పరవాడ నియోజక వర్గంలో స్వతంత్రుడుగా పోటీ చేసిన తిరుగు బాటు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్. పి. అప్పల నాయుడు గెలిచారు.

మొత్తం ఓట్లు	63006
నమోదైనవి	34780
మురిగిపోయినవి	2063
శ్రీ అప్పలనాయుడు (కాం)	17234
శ్రీ బి. వి. కృష్ణమూర్తి నాయుడు (కాం)	10070
శ్రీ పి. సన్యాసి నాయుడు (స్వ)	7471

ఇచ్ఛెంపు-కమ్యూనిస్టు

ఖమ్మం జిల్లాలోని ఇచ్ఛెంపు నియోజక వర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కె. ఎల్. నరసింహారావు గెలిచారు.

ఓట్లు	59233
నమోదైనవి	39615
మురిగినవి	2051
శ్రీ నరసింహారావు (కమ్యూ)	21557
శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు (కాం)	12863
శ్రీ జ. సత్యనారాయణ (స్వ. పా.)	2051

స్వతంత్ర పార్టీ అభ్యర్థి ధరావతు కోల్పోయాడు.

మిర్యాలగూడా-కాంగ్రెసు

నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడా నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సి. కృష్ణారెడ్డి గెలిచారు. క్రితంలో ఇది కమ్యూనిస్టుస్థానం.

ఓట్లు	69917
నమోదైనవి	44988
మురిగినవి	2181
శ్రీ కృష్ణారెడ్డి (కాం)	24688
శ్రీ సీతారామరెడ్డి (కమ్యూ)	20300

పరకాల-కాంగ్రెసు

వరంగల్ జిల్లాలోని పరకాల నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆర్. వరసింహా రామయ్య గెలిచారు. క్రితంలో కూడా ఈ స్థానం కాంగ్రెస్‌కే లభించింది.

ఓట్లు	59787
నమోదైనవి	22709
శ్రీ ఆర్. వరసింహాయ్య (కాం)	12043
శ్రీ డి. వరసింహారామయ్య (కమ్యూ)	7442
శ్రీ జ. నుదర్శన్ (స్వ. పా.)	3224

మార్టూరు-కాంగ్రెసు

గుంటూరుజిల్లాలోని మార్టూరు నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మాతి వెంకటేశ్వర్లు గెలిచారు. క్రితంలో ఇక్కడ స్వతంత్ర అభ్యర్థి గెలిచారు.

ఓట్లు	73926
నమోదైనవి	46786
మురిగినవి	1893
శ్రీ వెంకటేశ్వర్లు (కాం)	17973
శ్రీ కె. బుచ్చయ్య (స్వ. పా.)	10779
శ్రీ పి. శ్రీరాములు (కమ్యూ)	16141

బలిజపేట-కాంగ్రెసు

శ్రీకాకుళం జిల్లాలోని బలిజపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వాసిరెడ్డి కృష్ణ మూర్తి నాయుడు గెలిచారు. క్రితంలో కూడా ఇది కాంగ్రెస్‌కే లభించింది.

ఓట్లు	58000
నమోదైనవి	40046
మురిగినవి	1538
శ్రీ కృష్ణమూర్తి నాయుడు (కాం)	31843
శ్రీ డి. సూర్యనారాయణ (స్వ. పా.)	8203

విజయవాడ (ఉ)-కమ్యూనిస్టు

విజయవాడ ఉత్తర భాగం నియోజక వర్గం నుండి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ తమ్మిన పోతరాజు గెలిచారు. కాంగ్రెస్ నుండి ఈ స్థానాన్ని కమ్యూనిస్టు పార్టీ సంపాదించుకున్నది.

ఓట్లు	73309
నమోదైనవి	57948
మురిగినవి	1053
శ్రీ తమ్మిన పోతరాజు (కమ్యూ)	28979
శ్రీ మరుపిళ్ల చెట్టి (కాం)	24148
శ్రీ శేషినేని వెంకయ్య (స్వ. పా.)	1992
శ్రీ బాయిన ఆప్పారావు (జ. సం.)	1383
శ్రీ కొండా సూర్యప్రకాశరావు (స్వ)	393

లోక్‌సభ ఫలితాలు ఆంధ్రప్రదేశ్

చిత్తూరు — కాంగ్రెసు

లోకనాయక శ్రీ ఆసంతశయనం అయ్యంగారు కాంగ్రెసు అభ్యర్థిగా చిత్తూరు లోక్‌సభా నియోజకవర్గంనుండి ఎన్నికైనారు.

ఓట్ల వివరాలు :

శ్రీ ఆసంతశయనం అయ్యంగారు (కాం)	130026
డా. సి. వి. ఎల్. నారాయణ్ (స్వ. పా.)	106062
శ్రీ కె. సిద్ధయ్యనాయుడు (స్వ)	52126
మొత్తం ఓట్లు	437865
నమోదైన ఓట్లు	287214
చెల్లని ఓట్లు	8929

తిరుపతి-కాంగ్రెసు

చిత్తూరు జిల్లా తిరుపతి లోక్‌సభ నియోజక వర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. దాస్ ఎన్నికైనారు.

శ్రీ పి. దాస్ (కాం)	119539
శ్రీ వి. వి. సిద్ధయ్యమూర్తి (స్వ. పా.)	102491
మొత్తం ఓట్లు	383042
నమోదైనవి	222030
చెల్లని ఓట్లు	6986

పెద్దపల్లి-కాంగ్రెసు

కరీంనగర్ జిల్లా పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎం. ఆర్. కృష్ణా తిరిగి ఎన్నికైనారు.

శ్రీ ఎం. ఆర్. కృష్ణా (కాం)	149561
శ్రీ వనమేవేలు (కమ్యూ)	65540
మొత్తం ఓట్లు	412740
నమోదైన ఓట్లు	215101
చెల్లని ఓట్లు	10679

కరీంనగర్-కాంగ్రెసు

కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జె. రమాపతిరావు ఎన్నికైనారు.

శ్రీ జె. రమాపతిరావు (కాం)	120472
శ్రీ జి. మాధవరెడ్డి (స్వ)	53069
శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు (కమ్యూనిస్టు) శాసనసభ్యుడు	51247
శ్రీ వంగయ్య (స్వ)	12636
మొత్తం ఓట్లు	437969
నమోదైన ఓట్లు	237421
చెల్లని ఓట్లు	11079

హైదరాబాదు-కాంగ్రెసు

హైదరాబాదు లోక్‌సభ నియోజకవర్గం నుండి ప్రస్తుత కాంగ్రెసు సభ్యుడు డాక్టర్ జి. ఎస్. మెల్‌కోటే తిరిగి ఎన్నికైనారు.

డా. జి. ఎస్. మేల్‌కోటె (కాం)	94447
శ్రీ అబ్దుల్ వహీద్ జనసి (స్వ)	53378
శ్రీ మార్‌వర్‌కుండ్ ఆలీఖాన్ (స్వ)	9908
డా. ఎల్. ఏ. ఎస్. శర్మ (జ.సం.)	6724
శ్రీ బి. ఎస్. రత్నాకర్ (స్వ)	5174
మొత్తం ఓట్లు	314342
నమోదైనవి	169631
చెల్లని ఓట్లు	3814

అనంతపురం-కాంగ్రెసు

అనంతపురం జిల్లా లోక్‌సభ నియోజక వర్గంలో ప్రస్తుత సభ్యులు శ్రీ ఉస్మాన్ ఆలీఖాన్ తిరిగి ఎన్నికైనారు.

శ్రీ ఉస్మాన్ ఆలీఖాన్ (కాం)	120826
శ్రీ ఐ. నరాజన్ (కమ్యూ) (కౌన్సిల్ సభ్యులు)	95958
శ్రీ వి. లక్ష్మయ్య (స్వ)	22494
శ్రీ డి. అశ్వత్థన్న (స్వ. పా.)	51131
మొత్తం ఓట్లు	467558
నమోదైన ఓట్లు	290409
చెల్లని ఓట్లు	10969

నిజలింగప్ప ఓటమి

ప్రజాసోషలిస్టుపక్ష కార్యదర్శి ఎస్. జి. గోరే పరాజయం

బెంగుళూరు, ఫిబ్రవరి 27— మైసూరు ఉపముఖ్యమంత్రి, చాలా ఏలుకుబడిగల వ్యక్తి శ్రీ కేదార్ పాండే (వీరిలో పోటీచేసిన స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ రాజనారాయణ్ బిక్రంషా ఒక హెలికాప్టర్‌లో తిరిగారు), వర్తిమ బెంగాల్ రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ పతిత్‌పావన్ సింహా (దక్షిణ కూచ్ బీహార్) వోడిపోయారు.

లోక్‌సభకు పూనామంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎన్. ఎస్. మోరేతో పోటీ చేసిన ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. జి. గోరే వోడిపోయారు.

ఓడిపోయిన ప్రముఖులలో ఈ క్రిందివారు గూడా ఉన్నారు :—కేరళలో కానర్లోడ్ (లోక్‌సభ) నుంచి పోటీచేసిన మాజీ మద్రాసుమంత్రి శ్రీ కె. ఆర్. కరుంత్ (ప్ర. సో. వ.) ఓడిపోయారు—కమ్యూనిస్టు శ్రీ ఏ. కె. గోపాన్ గెల్చారు.

రాజాస్థాన్ ఆరోగ్యమంత్రి శ్రీ బిద్రివసాద్ గుప్త వోడిపోయారు—ప్రత్యర్థి శ్రీ సతీశ్ కుమార్ (స్వతంత్ర) 6 వేల ఓట్ల ఆధిక్యంతో గెల్చాడు.

కృష్ణగిరి లోక్‌సభ నియోజకవర్గంలో రాజాజీ కుమారుడు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సి. ఆర్. నరసింహాన్ వోడిపోయారు. ప్ర. ము. క. ఆభ్యర్థి శ్రీ కె. రాజారాం గెల్చారు.

రాజాస్థాన్‌లో ఉపముంత్రి శ్రీ పూనంచంద్ (లూనీ నియోజకవర్గం), మైసూరు గ్రామీణ పరిశ్రమల ఉపమంత్రి శ్రీమతి లీలావతి వెంకటేష్ (నీర్‌హట్టి నియోజకవర్గం), బీహారు వ్యవసాయికల ఉపమంత్రి శ్రీ లలితేశ్వర్ ప్రసాద్ సాహి (లాల్‌గంజ్), బీహారు పరిపాలనా శాఖ

తెనాలి-కమ్యూనిస్టు

గుంటూరు జిల్లా తెనాలి లోక్‌సభ నియోజక వర్గంలో ఆచార్య రంగాను వోడించి కమ్యూనిస్టు అభ్యర్థి ఎన్నికైనారు.

శ్రీ కొల్లా వెంకయ్య (కమ్యూ)	143396
శ్రీ ఎన్. వి. ఎల్. వరసింహారావు (కాం)	119469
ఆచార్య రంగా (స్వ. పా.)	92672
మొత్తం ఓట్లు	478771
నమోదైన ఓట్లు	364145
చెల్లని ఓట్లు	8608

కడప-కమ్యూనిస్టు

కడప లోక్‌సభ నియోజకవర్గంలో కమ్యూనిస్టు శాసన సభ్యుడు, లోక్‌సభా కాంగ్రెసు సభ్యుని వోడించి ఎన్నికైనారు.

శ్రీ కె. శ్యాంరెడ్డి (కమ్యూ)	158877
శ్రీ వి. రామిరెడ్డి (కాం)	135010
శ్రీ ఎస్. రంగారెడ్డి (స్వ. పా.)	48325
సయ్యద్ అబ్దుల్ సత్తార్ (స్వ)	15743
మొత్తం ఓట్లు	497180
నమోదైన ఓట్లు	360955
చెల్లని ఓట్లు	10990

కర్నూలు-కాంగ్రెసు

కర్నూలు లోక్‌సభ నియోజకవర్గంలో ప్రస్తుత రాజ్యసభ సభ్యులు శ్రీమతి డి. యశోదా రెడ్డి తిరిగి కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నికైనారు.

శ్రీమతి డి. యశోదారెడ్డి (కాం)	121999
శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి (స్వ)	85085
శ్రీ డి. వి. సుబ్బశాస్త్రి (స్వ)	50005
శ్రీ కె. బసిరెడ్డి (స్వ)	5125
శ్రీ ఎస్. కె. అహ్మద్ (స్వ. పా.)	23788
మొత్తం ఓట్లు	463773
నమోదైనవి	286002
చెల్లనివి	11741

అనకాపల్లి-కాంగ్రెసు

అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గంలో ప్రస్తుత లోక్‌సభ సభ్యులు శ్రీ ఎం. సూర్య నారాయణమూర్తి తిరిగి కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నికైనారు.

శ్రీ ఎం. సూర్యనారాయణమూర్తి (కాం)	96895
శ్రీ వి. వెంకటరమణ (స్వ.పా.) (రాజ్యసభ సభ్యుడు)	80885
మొత్తం ఓట్లు	427863
నమోదైన ఓట